క్లుప్తంగా

శబరిమలకు తరలిన మాలధారులు



మద్దూరు: అయ్యప్ప మాలధారులు ఆదివారం ఆ స్వామిని దర్శించుకొనెందుకు ఆదివారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. పాతబస్టాండ్ అంజనేయస్వామి దేవాలయంలో సత్యానారాయణగౌడ్, విష్ణు, శ్రీనివాస్‌రెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడులను కట్టారు. వెంకటప్ప, నర్సిములు, నరేష్, నారాయణ, సూరిబాబు తదితరులున్నారు.

ఆత్మకూర్: పట్టణంలో మతసామరస్యం వెల్లువిరిసింది. పట్టణానికి చెందిన ముస్లింలు అయ్యప్ప మాలాదారులకు అన్నదానం చేసి సోదరాభావాన్ని చాటుకున్నారు. పట్టణంలోని అయ్యప్పస్వామి సన్నిధానంలో ఆదివారం సిరాజ్, ఖాజాపాష, అనీస్‌అహ్మద్, లైక్‌పాష, అజ్జర్‌బేగ్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారికి అభిషేకం తదితర పూజలు చేశారు. అనంతరం దీక్షపరులకు, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అనిల్, శ్రీను, శ్రీకాంత్, రఘు, చందు, గాడిలక్ష్మణ్, హర్షగౌడ్, బాలు, నరేష్, పాండు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

చిన్నచింతకుంట: నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రంలో సామాజికవేత్త దండు వెంకటేష్ వృద్ధులకు, వితంతులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం కేకును కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయడం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మోషే, బషీర్‌అహ్మద్, భక్తరాజు, ఎంకే విజయ్, క్రాంతి, అదిత్య, శ్రీకాంత్, రవితేజ ఉన్నారు.

బీమాకోరేగావ్ స్మారక స్తూపం సందర్శన

మహబూబ్‌నగర్ రూరల్: మహారాష్ట్రలోని పూణె జిల్లాలో గల బీమాకోరేగావ్ స్మారక స్థూపాన్ని మాల మహానాడు నాయకులు సందర్శించారు. మహర్ల శౌర్య విజయోత్సవ దినాన్ని పురస్కరించుకుని మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కానుగడ్డ యాదయ్య, రాష్ట్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, రాష్ట్ర కార్యదర్శి మిట్టమీది బాలరాజు, ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దబ్బా రాములు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు దర్శించుకున్నారు. మహర్లు 1818 సంవత్సరంలో 500 సైన్యంతో 30 వేల పిశ్వ సైన్యాన్ని 12 గంటలు నిరంతరాయంగా ఆపకుండా పోరాడి విజయం సాధించారని, అందుకోసమే జనవరి 1న మహర్ల విజయ దినోత్సవంగా జరపడం ఆనవాయితీగా వస్తుందని కానుగడ్డ యాదయ్య తెలిపారు.

గోపురం పనులు ప్రారంభం

దేవరకద్ర: మండల కేంద్రంలోని వందేళ్ల చరిత్ర కలిగిన శివాలయం నూతన గోపుర నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పాత గోపురం శిథిలావస్థకు చేరడంతో దాన్ని కూల్చివేసి కొత్తగా గోపురం నిర్మాణ పనులను దేవస్థానం వారు చేపట్టారు. అలాగే వందేళ్ల క్రితం నిర్మించిన వీరప్పయ్యస్వామి దేవాలయం గోపురాన్ని కూడ పూర్తిగా తొలగించి నూతన గోపురం పనులకు శ్రీకారం చుట్టారు. గోపురాల నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారని దేవస్థాన కమిటీ చైర్మన్ శివానంద్ తెలిపారు.

క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత

మహబూబ్‌నగర్ రూరల్: మండల పరిధిలోని కోటకదిరలో దివంగత మన్యంగౌడ్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ముందుగా రైతుబంధు మండల అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తులో విద్యతో పాటు ఉద్యోగాల్లో కూడా స్పోర్ట్స్ కోటా ద్వారా అత్యుత్తమ ఫలితాలు పొందవచ్చని అన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని, క్రీడా నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి కింద రూ. 25 వేలు అందజేశారు. సర్పంచ్ మల్లు రమ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ మస్తాన్, ఉప సర్పంచ్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

బైరి నరేష్‌ను శిక్షించాలి

చిన్నచింతకుంట: బైరి నరేష్‌పై కేసు నమోదు చేసి వెంటనే శిక్షించాలని మండలంలోని కురుమూర్తి గ్రామ సమీపంలోని ఆత్మకూర్, దేవరకద్ర రహదారిపై ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు రాము మాట్లాడుతూ బైరి నరేష్ అయ్యప్ప స్వామి, హిందు దేవులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బైరి నరేష్‌ను అరెస్ట్ చేసి పీడీయాక్ట్ నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఆలయాలలో పూజలు



పేటలో వేడుకలు జరుపుకుంటున్న చిన్నారులు



కేక్‌కటింగ్ చేస్తున్న సీఐ సీతయ్య



మరికల్ చౌరస్తాలో..



ఊట్కూరు చెక్‌పోస్టు వద్ద వేడుకలు



ఎంబినేజర్ చర్చిలో సందేశం అందిస్తున్న పాస్టర్



పేటలో ప్రత్యేక ప్రార్థనలు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో ఆదివారం చిన్నాపెద్ద భేదం లేకుండా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. కేక్‌లు కట్‌చేసి మిత్రులకు, బంధువులకు పంపిణీ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం మహిళలు తమతమ ముంగిళ్లను రంగవల్లులతో నింపేశారు. జిల్లా కేంద్రంలోని సాయివిజయ్ కాలనీలో సాయిబాబా, తోట హనుమాన్ మందిర్, లింగయ్యగుడి, సత్యనారాయణ స్వామి అలయంలో అర్చనలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని యాద్గీర్ రోడ్‌లో ఎంబినేజర్ చర్చిలో పాస్టర్ జాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అంతకుముందు చర్చిలో సాంస్కృతిక కార్యక్రమాలలో యువతి, యవకులు యేసు ప్రభువు పాటలు పాడుతూ పలువురిని ఆకట్టుకున్నారు. పాస్టర్ జాన్ మాట్లాడుతూ క్రీస్తు మార్గంలో జీవనం సాగించాలని, ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని కోరారు.

మక్తల్: నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వనజ, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ నిజాంపాష, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అభియాన్ చైర్మన్ కొండయ్య, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీహరి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని తదితరులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సీతయ్య, ఎస్ఐ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు. బందోబస్తు నిర్వహించారు.

ఊట్కూరు: మండలంలో శనివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఆదివారం ఆలయాల్లో ప్రత్యేక పూజలుచేపట్టారు. ఎస్ఐ రాములు ఆధ్వర్యంలో స్థానిక చెక్‌పోస్టు దగ్గర కేక్‌కట్‌చేశారు.

మరికల్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మరికల్ మండలంలో శనివారం ఇందిరాగాంధీ చౌరస్తాలో యువకులు కేక్‌లు కట్‌చేశారు. వివిధ గ్రామాల ప్రజలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.

నర్వ: మండలంలో 2023 కొత్త ఏడాదికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కేక్ కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకొన్నారు. నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాథర్పేడ్‌లోని సాయిబాబ ఆలయంతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ యువకులు ఉత్సాహంగా కేక్‌లు కట్‌చేసుకొని ఆనందం పంచుకున్నారు.

మాగనూర్: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వాహించారు. సీతయ్య పోలీస్‌స్టేషన్‌లో కేక్‌కట్ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కోస్గిలో నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కోస్గి: పట్టణంలోని నీలకంఠస్వామి దేవాలయంలో ఆదివారం కురిహినిశెట్టి(జాంద్ర) సమాజం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బుడ్డప్ప, బసన్న, బుగ్గప్ప, లక్ష్మీనారాయణ, సత్యకుమార్, మంత శేఖర్, ఉమాశంకర్, భరత్‌కుమార్, శంకర్, బాలేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి



యువక మండలి అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

మరికల్: యువత క్రీడల్లో రాణించాలని మరికల్ యువక మండలి సభ్యులు అన్నారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. పార్టీలకు అతీతంగా సభ్యులను సన్మానించారు. అధ్యక్షులు రవికిరణ్, ఎంపీటీసీ గోపాల్, హరిప్రసాద్, సుదర్శన్, శేఖర్, నారాయణ, వెంకటేష్‌గౌడ్, సత్యన్న, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కల్వర్టులు



మరికల్: నారాయణపేట జిల్లా కేంద్రానికి వేళ్లే రోడ్డు మరమ్మతులకు నోచుకోక ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ దారిలో ఉన్న కల్వర్టులు ప్రమాదకరంగా ఉండడంతో వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. దీంతో భయంభయంగా వాహనాలు నడుపుతున్నామని చెబుతున్నారు. కల్వర్టు వద్ద ప్రమాదాలు జరగకుండా అవసరమైన మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో పలు సందర్బాలలో కల్వర్టుల వద్ద ప్రమాదాలు జరిగాయని, వాహనదారులు మృతువాత పడుతున్న పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు విషయంలో ఎలాంటి స్పష్టత రాకపోవడంతో కల్వర్టులు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిధుల మంజూరుకు కృషిచేయాలని, కల్వర్టుల వద్ద మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

నేడు వేంకటేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు

నర్వ: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం నర్వ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు గీతాప్రచార సమితి సభ్యులు నరేష్ తెలిపారు. నర్వ భక్త సమాజం ఆధ్వర్యంలో ఉత్తర ద్వారా దర్శనం, వెంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకం, గోపూజా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. అనంతరం గీతాప్రచార సమితి ద్వారా అఖండ గీతా పారాయణ నిర్వహణ ఉంటుందన్నారు. కార్యక్రమానికి ఇస్కాన్ టెంపుల్ రమాకాంత్, రాకేశ్వరమాధవశర్మ, రామకృష్ణ సేవా సమితి నుంచి ప్రణేశ్వర్, కోస్గి నుంచి రఘోత్తమాచార్య తదితరులు హాజరవుతున్నారన్నారు.

కమిటీ ఏర్పాటు

నర్వ: జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేల విగ్రహ నిర్మాణ కమిటీని ఆదివారం రాయికోడ్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా శంకర్, అధ్యక్షులుగా గోపాల్, ఉపాధ్యాక్షులుగా శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా రామకృష్ణ, ముఖ్య సలహాదారులుగా చిన్న హన్మంతు, ఎల్లప్ప, బాలకృష్ణ, హన్మంతు వెంకటయ్య, మల్లేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ విగ్రహ నిర్మాణానికి కృషి చేస్తుందని తెలిపారు.

కేసు నమోదు

ఊట్కూరు: అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఊట్కూరు గ్రామానికి చెందిన రఘువీర్ గురుస్వామి పిర్యాదు మేరకు శనివారం రాత్రి బైరి నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఆదివారం ఎస్ఐ రాములు తెలిపారు. శనివారం చెక్‌పోస్టు దగ్గర స్వాములు రాస్తారోకోలు నిర్వహించారని ఆయన తెలిపారు.

నూతన ప్రెస్‌క్లబ్ ఎన్నిక

మాగనూర్: మండలం ప్రెస్‌క్లబ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు సీనియర్ పాత్రికేయులు ప్రహ్లద్‌రెడ్డి తెలిపారు. అధ్యక్షుడుగా వి. రాజు, గౌరవ అధ్యక్షుడుగా ప్రహ్లద్‌రెడ్డి , ఉపాధ్యాక్షులుగా శంకర్, ఆశోక్, ప్రధానకార్యదర్శిగా యు. ఆశోక్‌కుమార్, సహాయకార్యదర్శిగా అంజనేయులు, కోశాధికారిగా శేఖర్‌గౌడ్, కార్యదర్శులుగా కతలప్ప, రాములు ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

పగిలిన భగీరథ పైపులైన్



వృథాగా పారుతున్న మిషన్ భగీరథ నీరు

మరికల్: మండలంలోని తీలేర్ స్టేజీ సమీపంలో భగీరథ పైపులైన్ పగలడంతో నీరు వృథాగా పోతోంది. శనివారం రాత్రి ఈ ఘటన జరిగింది. దీంతో పొలాలపై నుంచి నీరు వెళ్తోంది. పలు గ్రామాలకు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపొయింది.గతంలోనూ ఇక్కడే పైపులు పగిలి వారం రోజుల పాటు నీటి సరఫరా నిలిచింది. కాగా నామమాత్రపు మరమ్మతులతో చేతులు దుపులుకున్నారు. శాశ్వత మరమ్మతులు చేయకపోవడం వల్లే భగీరథ పైపులు లీకేజీలు అవుతూ పగులుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికై నా సంబంధిత అధికారులు చొరవచూపాలని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతున్నారు.

అర్ధరాత్రి వరకు తనిఖీలు

మరికల్: నూతన సంవత్సరం సందర్భంగా శనివారం అర్ధరాత్రి వరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మరికల్ జాతీయ రహదారిపై మద్యం సేవించి బైక్‌లతో రోడ్లపైకి వచ్చిన వారిని పట్టుకున్నారు. డ్రంకన్ అండ్ డ్రైవ్‌లో దొరికిన పలువురిపై కేసులు నమోదు చేశారు. వారి బైక్‌లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మొత్తం 15 కేసులు నమోదు అయినట్లు పోలీసులు వివరించారు.



మరికల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



కలశంతో ఊరేగింపుగా వెళ్తున్న మాలధారులు



మహా పడిపూజకు హాజరైన భక్తులు

మక్తల్: పట్టణంలో ఆదివారం అయ్యప్ప నామస్మరణ మార్మోగింది. మాలధారులు అయ్యప్ప స్వామి 40 వ మహాపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు ఉమామహేశ్వర ఆలయం నుంచి ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందించారు. డీసీసీబీ చైర్మన్ నిజాంపాష, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వాకిటి శ్రీహరి, మాజీ ఎంపీపీ కొండయ్య, ఆలయ కమిటీ చైర్మన్ చేర్మేన్ చంద్రకాంత్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, వైస్ చైర్‌పర్సన్ అఖిల రెడ్డి, సీఐ సీతయ్య, ఎస్సై పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటలపోటీలు



నెట్‌బాల్‌పోటీల విజేతలతో ఉపాధ్యాయ బృందం

మరికల్: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని కొండాపూర్ గురుకుల పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు విజేతలకుబహుమతులను అందజేసి ప్రోత్సహించారు. క్రీడలలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశించారు. ప్రిన్సిపాల్ రాజరాం, రామ్మోహన్‌గౌడ్, సుగుణాకర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

యమడేంజర్..!



ప్రధాన రహదారిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఉన్న యూటర్న్



కొత్తబస్టాండ్ దారిలో ..



ప్రధాన రహదారిలో యూటర్న్ తీసుకుంటున్న వాహనదారులు

- ప్రాణాలు తీస్తున్న యూటర్న్లు
- ఎలాంటి సూచికబోర్డు లేని వైనం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా స్థానిక సుభాష్ రోడ్ నుంచి సెంటర్ చౌక్ వరకు విశాలంగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. డివైడర్ ఏర్పాటు చేసి మొక్కలను నాటి ఆహ్లాదకరంగా మార్చారు. కానీ ఈ రోడ్డులో ఉన్న యూటర్నులు ప్రయాణికులకు సమస్యగా మారుతోంది. ఇక్కడ ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న ఘటనలు తరుచూ జరుగుతుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఈ దారిలో ప్రధానంగా సుభాష్ రోడ్ నుంచి సెంటర్ చౌక్ వరకు ఎలాంటి యూటర్న్ లేకుండా డివైడర్ నిర్మాణం చేపట్టారు. సెంటర్ చౌక్ నుంచి పాత బస్టాండ్, వీరసావ్కర్ చౌరస్తా నుంచి సత్య నారాయణ చౌరస్తా వరకు ఎక్కడా యూటర్న్లులేవు. కానీ సత్యనారాయణ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రెండు కొత్త బస్టాండ్, ప్రధాన రహదారిలో యూటర్న్‌లు ఏర్పాటు చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి హైదరాబాద్ ప్రధాన రహదారిలో మూడుకు పైగా యూటర్న్‌లు ఉన్నాయి. సత్యనారాయణ చౌరస్తా నుంచి హైదరాబాద్ ప్రధాన రహదారిలో ఆరు యూటర్న్‌లు ఉండగా, ఎక్కడ కూడా ఎలాంటి సూచిక బోర్డులు కానీ స్పీడ్ బ్రేకర్స్ లేవు. ఆయా యూటర్న్‌ల వద్ద డివైడర్ గోడ ఎత్తుగా ఉండడంతో పాటు, నాటిన మొక్కలు ఏపుగా పెరగడంతో అటువైపు వేగంగా వస్తున్న ఆటోలు, బైక్‌లు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి సూచికబోర్డులు ఏర్పాటుచేయక పోవడమూ ప్రమాదాలకు కారణం అవుతోందని స్థానికులు చెబుతున్నారు. డిసెంబర్ 2022లో మార్కెట్ యార్డులోకి వెళ్లడానికి వ్యవసాయ యార్డులో వీధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి తన బైక్ పై యూటర్న్ తీసుకుంటున్న సమయంలో మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. ముగ్గురు త్రీవంగా గాయపడ్డారు. ఇలా రోజూ ప్రమదాలు జరుగుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా నివారించాలని పలువురు కోరుతున్నారు.

అటెన్షన్ ప్లీజ్

వ్యర్థాలతో నిండిన చెరువు



నారాయణపేట టౌన్ : పట్టణంలోని కొండారెడ్డిపల్లి చెరువును సుందరీకరణ పనులు చేపట్టడంతో చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. కానీ కొందరు చెరువులో చెత్తాచెదారం, పాస్లిక్ వ్యర్థాలు పారవేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతమంతా దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు అంటున్నారు. దోమలు బెడద అధికమవుతోందని దీంతో వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు వద్ద సేద తీరడానికి రాలేకపోతున్నామని అంటున్నారు. సంబంధిత అధికారులు వాటిని తొలగింపజేయాలని, ఇకపై చెరువులో ఎలాంటి వ్యర్థాలు వేయకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.